


# ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజలు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్ కోర్టును ఆశ్రయించవచ్చు
- జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. హేమలత

**శివంపేట్, మే 24 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి మండలాల తహసీల్దార్, ఎంపీడీవోలు, ఎస్సైలు, అగ్రికల్చర్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి హేమలత, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు మాట్లాడుతూ..

మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి నర్సాపూర్, కౌడిపల్లి, చిలిపిచేడ్, శివంపేట్, మండలాల గ్రామీణ ప్రాంత ప్రజలు పలు రకాల సమస్యలతో మండల్ లీగల్ సర్వీస్ కమి టీ నర్సాపూర్ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు, తద్వారా లీగల్ సర్వీస్ ద్వారా ఫ్రీ లిటిగేషన్ కేస్ నమోదు చేసుకొని సంబంధిత మండల స్థాయి అధికారులకు కానీ, వ్యక్తులకు కానీ నోటీసులను జారీ చేసి సమస్య పరిష్కారానికి పి.ఎల్.సి. కేసులను కొనసాగిస్తున్నాం, అట్టి నోటీసులకు మండల స్థాయి అధికారులు, ప్రతివాదులు స్పందించి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయస్థానానికి హాజరై సంబంధింత ఆధారాలతో జవాబు వేసి లీగల్ సర్వీస్ బెంచ్ ద్వారా న్యాయం పొందుటకు సంబంధిత అధికారులు తో పాటు పి ఎల్ సి కేసులు వాది ప్రతివాది తప్పనిసరిగా స్పందించాలి అన్నారు. లేనియెడల చట్టపరంగా లీగల్ సర్వీస్ ద్వారా తగు చర్యలు తీసుకుంటామని న్యాయమూర్తి ఈ సమావేశంలో వెల్లడించారు.

ముఖ్యంగా మండల స్థాయి అధికారులు మండలాలలో ఓల్డ్ ఏజ్ హోమ్ ల లో ఉన్నటువంటి వ్యక్తులకు ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ పథకాలను అందే విధంగా, చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో రైతులకు సీజన్లో ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి సీడ్స్ కానీ, ఎరువులు కానీ సకాలంలో అందే విధంగా చూడాలి, రోడ్లపై మద్యాన్ని సేవించి మద్యం తాగిన మత్తులో వాహనాలు నడిపితే తద్వారా ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదంజరిగే అవకాశం ఉంది కనుక ప్రమాదానికి పాల్పడ్డ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ మరి ఎవరైనా వ్యక్తులు కానీ ఎంతటి వారైనా ఉపేక్షించుటలేదని చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద పేద ప్రజలు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేన ప్పుడు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సా పూర్ ని ఆశ్రయించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో: బార్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ గౌడ్, లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్. స్వరూపరని, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ శర్మ, నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్,తహసిల్దార్ ఆంజనేయులు,చిలప్ చెడు తహసీల్దార్ సహదేవ్,డిప్యూటీ తహసీల్దార్ శివంపేట్, కౌడిపల్లి ఎంపీడీవో, ఎండీ. కలీం ముల్లై, చిలప్ చెడు ఎంపీడీఓ ఆనంద్, నర్సాపూర్ ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ రామ్మోహన్, శివంపేట్ ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ ఎం. తిరుపతిరెడ్డి,చిలప్ చెడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సింలు, నర్సాపూర్ ఏఎస్ఐ ఎండీ ముజీబ్, అగ్రికల్చర్ అధికారులు నర్సాపూర్ దీపిక,కౌడిపల్లి స్వప్న, చిలప్ చెడు డిబి. రాజశేఖర్,శివంపేట్ ఎన్.లావణ్య, న్యాయవాదులు ఏ.శ్రీనివాస్, హమీద్ హలీ, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, లీగల్ సర్వీస్ సిబ్బంది, పాల్గొనడం జరిగింది.



## పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

- గురుపీఠం ఫౌండర్ చైర్మన్ జి, శివకుమార్ గౌడ్

**శివంపేట్ మే 24 ( సిరి న్యూస్)** పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాజిరెడ్డి, శివంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తాను వారి నివాసంలో, శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ , ట్రస్టు సభ్యులు మారెళ్ళ మోహన్ రావు శ్రీ గురుపీఠంలో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి గురుపరంపర దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట, ఆది వృక్షాల పంచవటి, శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాశిష్టాన్ని తెలియజేసి జూన్ 5న జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసినట్లు గురుపీఠం ఫౌండర్ చైర్మన్ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి , శివంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు స్పందిస్తూ తప్పకుండా ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని చెప్పారు.



## ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం

**కొల్చారం, మే 25 (సిరి న్యూస్) :**కొల్చారం మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ (వృత్యంతర శిక్షణ) ను ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులపాటు శిక్ష కొల్చారం కేజీబీవీ నందు నిర్వహించగా ఈరోజు శిక్షణ కార్యక్రమం ముగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి శ్రీ సత్యానారాయణ వ్యవహరించగా, 8 మంది రిసోర్స్ పర్సన్లు వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణను అందించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కూడా ట్రైనింగ్ లో నేర్చుకున్న వివిధ అంశాలను తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లిన అనంతరం ఆచరించాలని విద్యార్థులలో 1పెంపొందించాలని మరియు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంపొందించాలని విద్యాధికారి సత్యనారాయణ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించి శిక్షణను ముగించారు. ఇట్టి కార్యక్రమంలో మండలములోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్ మరియు సిఆర్పిలు సాయికుమార్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు

# లారీ క్లీనర్ అదృశ్యం

**నార్సింగి, మే 24 (సిరి న్యూస్) :** బహిర్భూమికి అని వెళ్లిన లారీ క్లీనర్ తప్పిపోయిన సంఘటన మండల పరిధి జాతీయ రహదారి 44 వల్లూరు గ్రామ శివారులో చోటుచేసుకుంది.. నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం... కురువ రాముడు అలియాస్ కురువ రాయుడి తండ్రి కిష్టన్న (30) వృత్తి గొర్రెల కాపరి.. లారీ క్లీనర్ సూదిరెడ్డిపల్లి మంజి కర్నూల్ ఆంధ్రప్రదేశ్ నివాసి... ఈ నెల 17న సాయంత్రం లారీనెం. ఏపీ 21 టీబీ 7119పై లారీ డ్రైవర్ షేక్ కలీముల్లాతో పాటు క్లీనర్‌గా రాయచూర్ నుంచి నాగపూర్‌కు బియ్యం లొడ్డుతో బయలుదేరాడు. మార్గమధ్యంలో 18 న ఉదయం 8గంటల ప్రాంతంలో మండల పరిధిలోని వల్లూరు గ్రామం వద్ద జాతీయ రహదారి 44 పక్కన నల్లపోచమ్మ దేవాలయం దగ్గర బహిర్భూమికి అని వెళ్లి తిరిగి రాలేదు. డ్రైవర్ షేక్ కలీముల్లా 9గంటల వరకు అతని కోసం వెతికినా కనబడ లేదు. విషయాన్ని లారీ యజమాని అయిన కురువ సురేందర్, కురువ రాముడి సోదరుడు అయిన కురువ వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి తెలిపాడు. అతని ఫోన్ కూడా కలవడం లేదని తెలిపాడు. కురువ రాముడు గతంలో కూడా ఇలా ప్రవర్తించాడు. రాముడు ఆచూకీ కోసం బంధువుల వద్ద, ఇతర చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ విషయమై వెంకటేశ్వర్లు నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ దర్యాప్తు చేస్తున్నారు. తెలిసిన వారి వద్ద వెతకడం లో



ఆలస్యం అయ్యిందని వెంకటేశ్వర్లు తెలిపాడని ఎస్ఐ అన్నారు. రాముడు చామన ఛాయ రంగుతో, పెద్ద జుట్టు, మీసాలు కలిగి ఉన్నాడు. తప్పిపోయినప్పుడు లేత నీలి రంగు ప్యాంటు, ముదురు నీలం రంగు చొక్కా ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని, లేదా 87126 57938 నెంబరు పై సంప్రదించాలని ఎస్ఐ కోరారు.